₹ 30

మే - 2020

# దక్కన్ ల్యాండ్

సామాజిక రాజకీయ మాసపత్రిక

DECCAN LAND, HYDERABAD



93



- కరోనాపై బోయినపల్లి వినోద్ ఇంటర్వ్యూ
- అడవి బిడ్డల అస్తిత్వ పోరు
- ప్రపంచం ముంగిట సరికొత్త సవాలు..
- తెలుగు కావ్యాలలో కుల వృత్తులు



# దక్కన్ ల్యాండ్

సామాజిక, రాజకీయ మాసపత్రిక

సంపుటి: 8 సంచిక: 9 పేజీలు: 68

మే - 2020

సంపాదకులు
**మణికొండ వేదకుమార్**
9848044713
editordeccan@gmail.com

సహాయ సంపాదకులు
**కట్టా ప్రభాకర్**
**జాగాష్ వివి**

సర్క్యులేషన్
**హెచ్. మోహన్‌లాల్**

వాణిజ్య ప్రకటనలు
**సయ్యద్ ఖైజర్ భాష**
9030626288

ఫోటోగ్రాఫర్
**టి.స్వామి**
8374995555

కవర్‌పేజీ
**చిలువేరు ఉదయ లక్ష్మి**

చిత్రాలు
**కూరెళ్ల శ్రీనివాస్**

layout & composing @
CHARITHA IMPRESSIONS

printed @ DECCAN PRESS
అజామాబాద్, హైదరాబాద్-500 020.

కార్యాలయ చిరునామా


DECCAN LAND
"CHANDRAM" 3-6-712/2, St.No. 12,
Himayatnagar, Hyderabad - 500 029
TELANGANA
Mobile: 9030626288 Fax: 040-27635644
E-mail: desk.deccan@gmail.com
website : www.deccanland.com

**కృతజ్ఞతలు**

దక్కన్ ల్యాండ్ మాసపత్రిక సాహిత్యం విభాగంలో సలహాలు, సూచనలు అందించిన డా॥ ఎన్. రఘుకు మా కృతజ్ఞతలు.

# లోపలి పేజీల్లో...




ఒగ్గరాజు సోదరులు ........ డా॥ కొండపల్లి నీహారిణి ........ 6
మనల్ని మనం ప్రేమించుకుందాం... (ఎడిటోరియల్) ........ ఎం. వేదకుమార్ ........ 7
దళితోద్యమానికి మూలమలుపు కారంచేడు ........ సంగిశెట్టి శ్రీనివాస్ ........ 9
కాముల గలగలల టంకశాల 'సుల్తాన్ షాహీ' ........ పరవస్తు లోకేశ్వర్ ........ 13
ఆవరణ వ్యవస్థలు-మానవ వ్యవస్థలు ........ డా॥ ఆర్. సీతారామారావు ........ 15
అపురావాణి శాసనం ........ శ్రీరామోజు హరగోపాల్ ........ 17
దేశదేశాలను కదిలించిన ఆదేశ్ రవి అక్షరాలు ........ అంబటి వేణు ........ 19
ప్రపంచం ముంగిట సరికొత్త సవాలు ........ పుట్టా పెద్ద ఓబులేసు ........ 22
ఆరోగ్యాన్నిచ్చే ఆహారం ........ నాగసూరి వేణుగోపాల్/ కె. శైలజ ........ 25
వాతావరణ మార్పులు - వైద్య రంగం ........ ప్రొఫెసర్ డా॥ కె. సత్యలక్ష్మి ........ 28
అడవి బిడ్డల అస్తిత్వ పోరు ........ దక్కన్ న్యూస్ ........ 29
దివ్యాస్త్రం టీకా ........ దక్కన్ న్యూస్ ........ 31
స్వీయ నియంత్రణే ప్రస్తుత పరిష్కారం ........ కట్టా ప్రభాకర్ ........ 34
ప్రపంచ వ్యాప్తంగా పరిణమించిన కరోనా ........ కట్టా ప్రభాకర్ ........ 37
సాంప్రదాయ చిత్రకారిణి చిలువేరు ఉదయ లక్ష్మి ........ రామకృష్ణ కాంపాటి ........ 41
హైదరాబాదీలతో అక్కు, చక్కలా కలిసిపోయిన తమిళులు ........ ఈమని శివనాగిరెడ్డి ........ 43
తెలంగాణ జానపద కళారూపాలు ........ డా॥ శ్రీమంతుల దామోదర్ ........ 45
దళిత రైతుల దొంతర సేద్యం ........ నమస్తే తెలంగాణ ........ 47
తెలుగు కావ్యాలలో కుల వృత్తులు ........ యలగందుల కనకదుర్గ ........ 51
బాల్యంలోనే బ్యూటీ ఉంది ........ జాగాష్వివి ........ 55
లాక్‌డౌన్‌లో బాలలకు వరం బాలచెలిమి గ్రంథాలయం ........ దక్కన్ న్యూస్ ........ 57
గురి తప్పొద్దు ........ డా॥ ఎం. దేవేంద్ర ........ 59
స్త్రీ విముక్తిని కోరే జ్వలిత 'సంగడిముంత' ........ డా॥ ఉదారి నారాయణ ........ 62
పుస్తక పరిచయం ........ దక్కన్ న్యూస్ ........ 65
స్వీకారం ........ దక్కన్ న్యూస్ ........ 66


'దక్కన్ ల్యాండ్'లో అచ్చవుతున్న రచనలలో వ్యక్తమవుతున్న అభిప్రాయాలన్నింటితో సంపాదకులకు ఏకీభావం ఉండాల్సిన అవసరం లేదు. 'దక్కన్ ల్యాండ్'ను ప్రజాస్వామిక అభిప్రాయ వేదికగా, ప్రజాపక్ష రాజకీయార్థిక, సామాజిక సాహిత్య విశ్లేషణావేదికగా తీర్చిదిద్దాలన్నదే మా సంకల్పం. అందుకు అనుగుణంగానే అన్ని రకాల అభిప్రాయాలకు, భిన్నాభిప్రాయాలకూ స్థానం కల్పించాలన్నది మా ఉద్దేశం. వివిధ రంగాల్లో నిపుణుల రచనలను అందించడం ద్వారా ఆయా అంశాలపై, సమస్యలపై, పరిష్కార మార్గాలపై పాఠకుల్లో అవగాహన పెంపొందించడమే 'దక్కన్ ల్యాండ్' లక్ష్యం.

# ఆవరణ వ్యవస్థలు - మానవ వ్యవస్థలు - పరస్పర సంబంధాలు

"We need an earth - wisdom revolution, not an intromation revolution" వర్యావరణం గురించి మూడు దశాబ్దాలుగా అధ్యయనం చేసిన శాస్త్రవేత్త చెప్పిన మాట ఇది. సమాచార విప్లవం కాదు కావలసింది, భూవిజ్ఞాన విప్లవం అని అనటంలోనే శాస్త్రవేత్త సూచించదలచిన అర్థం, ప్రాధాన్యం ఏమిటో తెలుస్తుంది. వర్యావరణ పరంగా తలెత్తిన సమస్యలు, సంక్షోభాల గురించి ఐదారు దశాబ్దాలుగా వివిధ అను శాసనాలలో అధ్యయనాలు సమస్యను వివరించి, విశ్లేషించటమే కాకుండా పరిమితులకు లోబడి పరిష్కారాలను సూచిస్తున్నాయి. సూచిత పరిష్కారాల మీద వాద, వివాదాలు కూడా కొనసాగుతూనే ఉన్నాయి. అయితే శాస్త్ర సమాజం ఎప్పటికప్పుడు తన ఆందోళనను ప్రపంచం ముందు ప్రకటిస్తూనే ఉన్నది. శాస్త్రం ఆవిష్కరించిన వాటి గురించి అంతగా ఆందోళన చెందవనిలేదని అభివృద్ధి వాదం, పర్యావరణ వ్యతిరేక వాదం ప్రతివాదనలు వినిపిస్తూనే ఉన్నది. పర్యావరణం ఎదుర్కొంటున్న సమస్యలు సంక్షోభాలు అర్థం కావాలంటే వర్యావరణ, మానవ వ్యవస్థలు ఏవిధంగా పనిచేస్తాయి. వీటి పరస్పర సంబంధం ఏమిటో తెలుసు కోవలసి ఉంటుంది. అయితే వర్యావరణం గురించి తెలుసుకునే ముందుగానే, మానవ వ్యవస్థకు వర్యావరణ వ్యవస్థలకు గల సంపర్కం గురించి కానీ తెలుసుకునే ముందు ఒక విషయాన్ని తప్పనిసరిగా జ్ఞాపకం తెచ్చుకోవాలి.



మానవాళి ఎదుర్కొంటున్న పర్యావరణ సంక్షోభాలకు తేలికైనా పరిష్కారాలు అంత సులభంగా దొరకవు అనేది ఆ విషయం. "There are no easy or simple solutions to the environmental problems and challenges we face . We will never have a scientific certaintyor agreement about what we should do because science provides us with probabilities, not certainties, and advances through continuous controversy" దీని సారాంశం ఏమంటే మానవులుగా మనం ఎదుర్కొంటున్న సమస్యల విషయంగా శాస్త్ర సమాజం నిశ్చల నిశ్చితత్వాలను గానీ, ఒప్పందాన్నీ, హామీనివ్వదు. శాస్త్రం, సంభావ్యతలను అందిస్తుంది. నిశ్చితాలను కాదు. ఈ సంభావ్యతల ద్వారా నిరంతర వివాదంతో శాస్త్రం పురోగమిస్తుంది. అందువల్లనే శాస్త్రం ఏం చేయాలి? ఎట్లా వర్తించాలి అనేది చెప్పినా, సూచించినా అంతిమంగా అది సమస్త మానవాళి ఆచరణ మీదనే పరిష్కారం ఆధారపడి ఉంటుంది. ఈ అవగాహన ఉండటం వలన శాస్త్రం ఆవిష్కరించి వాస్తవాలకంటే, సత్యాలకంటే అవిష్కృత అంశాల మీద మానవాళి వర్తించటం అనేది ప్రాతిపదికగా మారుతుందని భావించాలి.

**ఆవరణ వ్యవస్థలు (Eco Syndoms) :**

పర్యావరణం అనగానే మన చుట్టూ ఉన్న పరిసరాలు అని అర్థమవుతుంది. ఇదొక వ్యవస్థ. ఈ వ్యవస్థలు వనరులను కల్పిస్తాయి. ఈ వ్యవస్థలో జాతులు లేదా నమూహాలు లేదా సమాజాలు, జనాభా లేదా సంతతి, జీవులతో కూడి ఉంటుంది. ఇవి మూడు విధాలుగా ఉంటాయి.

**ఒకటి : ఉత్పత్తిదారులు** (Producers)

**రెండు : వినియోగదారులు** (Cansumers)

**మూడు : విచ్ఛిన్నకారులు** (Decomposers)

వర్యావరణ వ్యవస్థలు కొన్ని రకాల మూర్పులకు గురవుతూ ఉంటాయి. ఈ మార్పులు జనసంఖ్యా గతిశీలత, పురోవృద్ధి, వరిణామాల ద్వారా సంభవిస్తుంటాయి. వర్యావరణ వ్యవస్థ ప్రాథమికంగా శక్తి ప్రవాహం మీద ఆధారపడి పనిచేస్తుంది. ఈ శక్తి ప్రవాహానికి మూలం సూర్యరశ్మి లేదా సూర్యకాంతి. ఆవరణ వ్యవస్థలోని వనరులు రెండు విధాలుగా అంటే వదార్థ వనరులు గాను, శక్తి వనరులుగాను ఉంటాయి. పదార్థవనరులు నిర్జీవ, జీవ వనరులుగా ఉండవచ్చు. ఈ నిర్జీవ వనరులు పునరుత్పత్తి చెందలేని ఖనిజాలుగాను, పునరుత్పత్తి చెందగల గాలి, నీరు, నేలగాను ఉండవచ్చు. అదేవిధంగా జీవ వనరులు భౌమ వ్యవస్థలుగాను అనగా, ఎడారులు, పచ్చిక బయళ్ళు, అదవులుగాను మరియు జల వ్యవస్థలుగా అంటే సముద్రాలు, సరస్సులు, ప్రవాహాలు, చిత్తడి నేలలుగాను ఉంటాయి.

భౌమవ్యవస్థలో ఆహార ఉత్పత్తికి వంటలు, ఇతర జీవరాశిగాను చేపలుగానూ ఉంటాయి. వంటల వృద్ధి క్షయాలు వాతావరణ పరిస్థితులు క్రిమికీటకాల నివారణ, నియంత్రణపై ఆధారపడి ఉంటాయి. అందువల్ల ఇదికూడా మరో విధంగా